

A COMMUNIQUE OF BFCM

దేవునితో మన సత్ సంబంధము

# సంబంధ్

Our true relationship with God



సంపుటి 5. సంచిక 1 అగస్టు - 2012

For Private Circulation only

సంభంద్

(ఆధ్యాత్మిక పత్రిక)

ప్రధాన సంపాదకులు: పాస్టర్ పి. పౌలు
సహాయసంపాదకులు: జె. సామ్యేల్
సంపాదకులు: పి. మెస్సయ్య బాబు

ఈ సంచికలో. . . .

1. విశ్వాసంతోజీవించుట.. ..దేవునిని సంతోషపరుచుట
2. బైబిలునుఅధ్యయనం చేయుట ఎలా?
3. హగ్గయి గ్రంథపరిచయం



మా చిరునామా :
పి. మెస్సయ్య బాబు,
సంబంధ్
బేతెస్థ ఫెలోషిప్ చర్చ్ మినిస్ట్రీస్,
డోర్ నెం:-1-57, అడ్డాడ (పోస్ట్),
పామర్రు(మం), కృష్ణాజిల్లా,
ఆంధ్రప్రదేశ్, ఇండియా - 521390

## విశ్వాసంతోజీవించుట....దేవునినిసంతోషపరుచుట

ప్రియ సత్ సంభంద్ పాఠకులకు ప్రభువైన క్రీస్తు నామములో వందనాలు. గత సంచికలో విశ్వాసములో నిలిచియుండుటను గూర్చి నేర్చుకొన్న విషయాలతో కూడ మరికొన్నివిషయాలను యోహాను 15:1-11 నుండి పరిశీలించుదాం

4. అంటకట్టబడియుండుట లేక నిలిచియుండుట అనేది అన్యోన్యసంబంధమును సూచించును. మనం యేసులో అంటకట్టబడి యుంటాము. యేసు మనలో ఉండును. ఇది ఎంత ఆశ్చర్యం, ఎంతటి ఆధిక్యం ఇవ్వబడినది!(4 వ)

5. అంటకట్టబడియుండుట అనేది మంచి ఫలాలను ఫలించుటకు పునాది. మంచి ఫలాలు ఫలించి దేవుని సంతోపరచుట వలన దేవునికి చిరాకుగా ఉండునని పాపం మానవుని హృదయాన్ని ఒప్పించును. ఇది సత్యానికి ఎంత దూరంగా ఉన్నదో. దేవుని శక్తి ద్వారా మంచి దైవిక జీవితమును జీవించుట దేవుని పరిశుద్ధత మనకు ఆపాదించుటద్వారా నెరవేర్చబడును (5,8వ)

6. దైవిక జీవితమును మనం జీవించుట ద్వారా మనకు గొప్ప ప్రాధాన్యత ఇవ్వబడినది. మనకు ఏది ఇష్టమో అది అడిగినప్పుడు దేవుడు దానిని మనకు అనుగ్రహించును. ( 7 వ)

7. ఆయన ఆజ్ఞలను గైకొనవలసిన భాధ్యత మనపై మోపబడినది. ఆ భాధ్యతను నెరవేర్చుటం వలన గొప్ప ప్రయోజనం కల్గును. తండ్రి యేసును ప్రేమించునంతగా యేసు మనలను ప్రేమించుచున్నాడు. (9-10 వ)

8. మనం సంపూర్ణానందమును కల్గియుందము. యేసు ఆనందము మనలో ఉన్నప్పుడు మన ఆనందము సంపూర్ణమగును. (11 వ)

మన యందు యేసు, యేసు నందు మనము నిలిచియుండుట, యేసు మనలో జరిగించిన క్రియ. ఇది మనలో దేవుని శక్తి ద్వారా జరిగినది. దేవుని పట్ల మరియు ఇతరుల పట్ల మనం ప్రేమ కల్గియుండుట యేసు ప్రేమ వలన కల్గినది. మనం విశ్వాసంలో నిలిచియుండుట, అది కార్యరూపందాల్చుట మన సొంత విశ్వాసమును బట్టి కాదు గాని ఆయన విశ్వాసము వలననే. (మరికొన్ని విషయాలను వచ్చే సంచికలో చూద్దాం)

★★★❄✠❄★★★



### ప్రేయర్ సెల్

మీరు భాధలతో కృంగిపోతున్నారా? శాంతి సమాధానములు లేక నశించుపోవుచున్నారా? సాతాను బంధకములతో శాతబడిశక్తులతో సతమతమవుచున్నారా? సహవాస కేంద్రాలలో జరుగు సంపూర్ణ రాత్రి ప్రార్ధనలకు పాల్గొనండి అత్మీయ మేలులు, స్వస్థతలను పొందండి. మీ సమస్యఏదైనను వెంటనే మాకు ఉత్తరము ద్వారాగాని ఫోను ద్వారాగాని తెలియపర్చండి మీకొరకు దైవజనులు పౌలు అయ్యగారు, సహవాస సేవకులము సంఘాలు తప్పక ప్రార్థిస్తాము. ప్రార్థనా అవసరతల కొరకు పత్రిక వలయువారు మా చిరనామాను సంప్రదించండి. ఫోన్ 08674-258588, 9949765054, 9963400823

ప్రియ సంబంధ్ పాఠకులకు ప్రభు పేరట వందనములు. మీరువ్రాస్తున్న ఉత్తరాలను బట్టి అనేకులకు ఈ పత్రిక ఆశీర్వాదకరముగా ఉన్నదని తలంచుచున్నాము గత కొన్ని పరిస్తితులను బట్టి పత్రికను ప్రచురించలేదు అని తెలియచేయుటకు చింతించుచున్నాము. మీరు ఈ పత్రిక మూలముగా దీవించబడినయెడల, దయచేసి దీనిని ఇతరులకు పరిచయము చేయండి. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునట్లు ఈ పరిచర్య నిమిత్తం కానుకలను పంపగోరిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు పంపవలెను. మేము మీ కొరకు ప్రార్ధించెదము.

-- ఎడిటర్

( Printed Matter Only) Book Post

S.No.

To

If undelivered Please return to:

**P. Messaiah Babu**
Samband
Bethesda Fellowship Church Ministries,
Addada (Po), Pamarru (Md),
Krishna (Dt), A.P -521390, India.
Phone : 08674-258588, 9963400823
E-mail: bfcm4you@gmail.Com.

# బైబిలును అధ్యయనం చేయుట ఎలా?

ప్రియ సంభండ్ పాఠకులకు గత సంచికలో బైబిలును అధ్యయనం చేయుట ఎలా? అనే శీర్షికన బైబిలును అధ్యయనం చేయుటలోని పద్ధతులు నిర్వచనాలను తెల్సుకొన్నాము మరికొన్ని విషయాలను తెలుసుకొందాం

బైబిలు పఠనమును గూర్చి కొన్ని సూత్రాలు

సత్యం కోసం మనం అమితాశక్తితో వెదకుచున్నప్పుడు బైబిలు అధ్యయనంలోని ప్రాధమిక సూత్రాలను మనం మరచిపోకూడదు. యూదా 3వ లో దేవుని వాక్యమును గూర్చి అనగా పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు వ్రాయుచున్నాను. బైబిలులోని దేవుని వాక్యపు అధికారమునకు లోబడినప్పుడు యూదా చెప్పినట్లుగా చేయగలం మరియు ఇతరులకు బోధించగలం(ఎఫె 4:11-16).

1. **ఇక్కడ కొంచెం అక్కడ కొంచెం**(యెషయ 28:9-13): దేవుడు తన సందేశాన్ని ఒక అధ్యాంలోగాని, లేక బైబిలులోని ఒక పుస్తకంలోనే గాని ఉండునట్లుగా సిద్ధపరచలేదు. సత్యము అనే తాత్వికభావము బైబిలు గ్రంధమంతటా కొట్టవచ్చినట్లుగా అగపడును

2. **సానుకూల దృక్పధం** (అ.పో 17:11-12): దేవుని సత్యాలను వెదకి నిరూపించిన ప్రజల యొక్క గొప్ప ఉదాహరణలను దేవుడు బైబిలులో మనకై ఉంచియున్నాడు. దేవుని వాక్యాన్ని స్వీకరించి తమ మనస్సులను దేవునికి లోబరుచు వారితో ఆయన పనిచేస్తాడు మరియు ఆశీర్వదిస్తాడు.

3. **దేవుని సంతోషపరచుటకు ఆశకల్గియుండుట** (2 తిమోతి 2:15): బైబిలు అధ్యయనం దేవునిని సంతోషపరిచేదిగా ఉండాలి. ఆయన మన ప్రజ్ఞాపాఠవాలకు లేదా శాస్త్రీయ పరిశోదనలకు మంత్రమగ్ధుడు కాడు. కాని దైవిక జీవితములో ఆత్మీయంగా ఎదుగుచున్న వారిని ఆయన ఆశీర్వదించును.

4. **భావమును చెప్పుటలో ఇతరుల జోక్యం లేదు**(2 పేతురు 1:20-21): దేవుని వాక్యము పరిశుద్ధాత్ముని ద్వారా బయలుపరచబడినది. దానిని అర్ధంచేసుకొనుటలో ఆయన సహాయంచేయును(1 కొరింధి 2:6-16). వ్యక్తిగతంగా అర్ధంచేసుకొనుట లేక భావమును విశదపరచుటకు బైబిలులోని అన్ని విషయాలతో తప్పక ఏకీభవించాలి లేక దాని సూత్రాలలో దేనిని విభేదించకూడదు(2 పేతురు 3:16)మరొక విధంగా చెప్పాలంటే ఒక తలంపు ఒక అభిప్రాయం కంటే ఎక్కువ కాదు మరియు అది ప్రమాదమై ఉండవచ్చు.

5. **దీనత్వం** (1 కొరింధి 8:1-3): తెలివిగలవారనేకులు ఎదుర్కొన్న గొప్ప ప్రశ్న దీనత్వం. దీనిని గుర్తుంచుకోవటం ఒక మంచి తలంపు. నిజమైన దేవుని సంఘం శతబ్దాల తరబడి చరిత్రలో గొప్పగొప్ప నాయకులైన వారు తీసుకొన్న సరైన నిర్ణయాలు దీనివిషయంలో గుర్తించటం మంచిది.

6. **సలహాకొరకు వేచిచూడటం** (సామెతలు 24:6): పరిచర్యలో ఒక్కరే విసుగుచెందించు ప్రశ్నలు గుప్పించుటకాక, అంతరంగిక, బహిరంగిక స్నేహితులైన సహోదరుల నుండి తెలివైన సలహాలను కోరవచ్చు. వాటిని ఇతరులకును తెలిపి ఆ విషయంపై పరిశీలన చేసి సరైన సమాధానం ఇవ్వమని కోరవచ్చు.

7. **ప్రార్ధన మరియు దైవధ్యానం**:-(కీర్తనలు 119:33-40,97-99) బైబిలు అధ్యయనములో మన తలంపులు, ఆలోచనలు సరైనవో కావో దేవుని చిత్తమును గ్రహించుట. విశ్వాసములో బలహీనులైన వారు, దేవుని ఎరుగని వారు ఆత్మీయ సంగతులను ఎరుగరు ( 1 కొరి 8:9,11-13)

ఈ సూత్రములను బైబిలు అధ్యయనంలో అనుసరించినట్లైతే క్రీస్తు శరీరమనబడిన దేవుని సంఘం లోపట, బయట కూడా సిద్ధాంతికపరమైన సందేహాలు వీడి విశ్వాసంలో కడవరకు నడవగలం. ప్రాముఖ్యంగా మత్తయి 24:4లో ఎవడును మిమ్మును మోసపరచకుండ చూచుకొనుడి అని చెప్పిన యేసు మాటను సలహాగా అనుసరించుదాం. (మరికొన్ని విషయాలను వచ్చే సంచికలో చూద్దాం)





(3వ పేజి కొనసాగింపు) ఉద్దేశ్యం. దేవుడు హస్తకృత్యాలైన ఆలయాల్లో నివసింపడు. ఆయనకు కావలసినవి సజీవమైన ఆలయాలు, అవి మానవ హృదయాలు.

ఇశ్రాయేలు ప్రజలు దేవుని మాటను హగ్గయి ద్వారా విన్నప్పుడు దాన్ని దేవుని మాటగానే అంగీకరించి, వారి విధేయత చూపించారు. ఆలయ నిర్మాణం మొదలు పెట్టారు. కాని మొదలు పెట్టిన వెంటనే నిరుత్సాహానికి గురి అయ్యారు. ఆ సమయంలో దేవుడు మరోసారి హగ్గయి ద్వారా తన ప్రజలతో మాట్లాడాడు. వారు కడుతున్న ఆలయం, మునుపటి ఆలయం కంటె అతి చిన్నదని అంటూ, వారు నిరుత్సాహపడ్డారు. కాని ప్రభువు వారితో హత్సకృతాలైన ఆలయాలు నాకవసరం లేదు అంటూ మీ హృదయాలు ప్రతిష్ఠించుకుని ఆలయం ఎంత చిన్నదైనా సరే మీరు నిర్మించుకుని మీ విలువలు సరిదిద్దుకుంటే, నా సన్నిధి మీతో వుంచుతాను అని అంటున్నాడు. 2:20-23 లో దేవుడు అంత్య దినాల గురించిన ప్రవచనం హగ్గయి ద్వారా అందిస్తున్నాడు. ఈ ప్రవచనం కాలాంతంలో జరుగబోయే విషయాల గురించి వివరిస్తుంది.

# ప్రార్ధనా విన్నపములు

1. అనేక ప్రాంతాలలో సేవ విస్తరించునట్లుగా ప్రార్ధించండి,సేవకునితో కూడ సహకరించు ఒక బృందం కావాలి ప్రార్ధించండి.
2. కూచిపూడి సంఘం వర్ధిల్లునట్లుగాను, కావలసిన అవసరతల నిమిత్తం ప్రార్ధించండి
3. పలుప్రాంతములలో టి-నెట్ తర్ఫీదు కార్యక్రమాలు ప్రారంభిస్తున్నాము సహకరించుచున్న మరియు పాల్గొనుచున్న వారి కొరకై ప్రార్ధించండి.
4. ప్రతి దినము మీ ప్రార్ధనా విన్నపములలో ఈ పత్రికను గూర్చి ప్రార్ధించండి.
5. లంకల కలవగుంటలో పరిచర్యచేస్తున్న పాస్టర్ సామ్యేలు గారి కుటుంబముగూర్చి పరిచర్య గూర్చి అనుబంధ సంఘముల గూర్చి ప్రార్ధించండి
6. బేతెస్ధ చారిటబుల్ సొసైటి నిర్వహించు కార్యక్రమాలగురించి ప్రార్ధన చేయండి. నెల నెల సేవకుల (కమిటి సభ్యుల) తర్ఫీదు కొరకై , ప్రార్ధనా శిభిరం ఏర్పాటు చేయటానికి ఏవిధమైన ఆటంకములు రాకుండునట్లు ప్రార్ధన చేయండి.
7. పుల్లపాడులో జరుగుచున్న పరిచర్య గూర్చి సంఘములను గూర్చి ప్రార్ధించండి
8. ఇబ్రహింపట్నంలో జరుగుచున్న పరిచర్య గూర్చి సంఘమును గూర్చి ప్రార్ధించండి

యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువగలది కీర్తన 116:15

## మహిమ ప్రవేశం



హోసన్నా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ ఏసన్న గారు పరమతండ్రి పిలుపునందుకొని 2012 ఆగష్టు 8 రాత్రి 7:45 ని:లకు పరమపదించారు. దేశ విదేశాలలో పరిచర్యను విస్తరింపచేసి అనేక వందల సంఘాలను స్థాపించిన దైవసేవకులు మన మధ్య లేకపోవటం వలన ఎంతో చింతించుచున్నాము సహవాసమును దేవుడు మరింతగా ఆదరించునట్లు ప్రార్ధించుదాం.

నడుచుకొందము" (గలతీ 5:24,25)

ఎ. పాప నైజము: దేవుని ఆత్మ ఆధీనంలో ఎవరు లేరో వారు గలతీ 5: 19-21లో ఉన్న లక్షణాలను కలిగియుంటారు. ఈ లక్షణములు ఎప్పుడైనా మిమ్మల్ని ఇబ్బందిపెట్టాయా?

బి. **పరిశుద్ధాత్మ ఫలము:** దేవుని ఆత్మ ఆదీనంలో కలవారు గలతీ 5:22,23లో ఉన్న గుణగుణాలు కల్గియుంటారు. పరివుద్ధాత్మ తెచ్చే ఈ ఫలాన్ని మీరు మీ జీవితంలో అనుభవిస్తున్నారా?

సి. **ఫలించుటకు పరిశుద్ధాత్ముని యొక్క ఆధిపత్యము**: పాపనైజమును అదిగమించుటకు, పరిశుద్ధాత్మ ఫలము ఫలించుటకు పరిశుద్ధాత్ముని ఆధిపత్యం అవసరము ( గలతీ 5:16, రోమా 8:1-13) పరిశుద్ధాత్ముని శక్తి ద్వారా మీ జీవితంలో మీరు ఫలించారా?

**పరిశుద్ధాత్ముని నింపుదల కలిగియుండుడి.**

దేవుడు పరిశుద్ధాత్మునితో నింపవలెనని కోరుతున్నాడు (ఎఫెసీ 5:18). ఆయన మిమ్మును శుద్ధిచేసి క్రీస్తు లక్షణములతో మిమ్మును నింపుతాడు. దేవుని ఆత్మతో నింపబడుటకు ఇక్కడ కొన్ని సలహాలు యివ్వబడినవి.

1. పరిశుద్ధాత్మ నింపుదలకై మీకు తెలియపర్చబడిన పాపములను **ఒప్పుకొనుము** (1యోహాను 1:9).
2. క్రీస్తుకు మీ జీవితము **ఫలింపజేయు** ఆధిపత్యం యిమ్ము (రోమా 6:12,13;12:1,2)
3. ఆయనను వెదకుటకు, ఆయన ఆధీనంలో మిమ్మును వుంచమని **అడగండి** (యోహాను5:14,15).
4. మీ విశ్వాసంలో ఆయనయందు స్థిరంగా ఫలించుటకు విశ్వాసంతో పరిశుద్ధాత్మ సంపూర్ణతను నింపుదలను **స్వీకరించండి.**

❄✟❄

## బేతెస్థ పరిచర్యల సేవా సమాచారం

అడ్డాడలో ప్రతి శనివారం ఉదయం టి-నెట్ : ట్రెయినింగ్ నెట్ వర్కింగ్ ఫర్ డిసైపుల్ మేకింగ్ చర్చెస్, టాఫ్టీ వారు అందించు అంతర్జాతీయ గుర్తింపుపొందిన కోర్సులు ప్రారంబించపడుచున్నవి.

◆ దేవుని వాక్యం కొత్త నిభంధనలోని అన్ని పుస్తకాలు, కీర్తనలు, సామెతలు మరియు ప్రసంగి గ్రంథములు ఆడియో రూపంలో సి.డిలుగా అందుబాటులో ఉన్నాయి కావలసినవారు సంప్రదించండి.

◆ ఈ పత్రికను ఇంటర్ నెట్ నుండి డౌన్ లోడ్ చేసుకొనవచ్చును.www.pmbabu.yolasite.com


ఇంటర్నేషనల్ స్థాయిలో వేదాంత విద్య ఇప్పుడు మన సమీపంలో

టి-నెట్ : ట్రెయినింగ్ నెట్ వర్కింగ్ ఫర్ డిసైపుల్ మేకింగ్ చర్చెస్, టాఫ్టీ వారు అందించు అంతర్జాతీయ గుర్తింపుపొందిన కోర్సులు ప్రారంబించపడుచున్నవి.

**వివరములకు : పి. యమ్. బాబు 9963400823**









# హగ్గయి

**రచయిత**: హగ్గయి గ్రంథాన్ని హగ్గయి ప్రవక్త వ్రాశాడు. యెరూషలేము దేవాలయాన్ని పునర్నిర్మించుటలో బబులోను చెర నుండి వచ్చిన యూదులను ప్రోత్సహించినవాడు (ఎజ్రా 5:1-2,6:14). యెరూషలేముకు రాకముందు చాల సంవత్సరాలు బబులోను చెరలో కాలం గడిపినవాడు. జెకర్యా ప్రవక్తకు సమకాలికుడు. పులియని రొట్టెల పండుగ లేక వారాల పండుగ సమయంలో జన్మించుటను బట్టి ఈయనకు హగ్గయి అని పేరు పెట్టబడింది. హగ్గయి అను మాటకు పండుగ లేక దేవుని పండుగ అని అర్థం.

**కాలము:** క్రీ.పూ. 520 సంవత్సరాల కాలంలో హగ్గయి గ్రంథం వ్రాయబడిందని చరిత్రకారుల అభిప్రాయం.

**సంధర్భం**: బబులోను చెర నుండి మాతృదేశమైన ఇశ్రాయేలు దేశానికి వచ్చిన యూదులను దేవాలయం పునర్నిర్మాణంలో వారిని ప్రోత్సాహించుటకు ఈ గ్రంథం వ్రాయబడింది.

**సందేశం**: బబులోను చెర నుండి వచ్చిన యూదులకు శిధిలావస్థలో వున్న దేవుని మందిరం తిరిగి పునర్నిర్మించి, ఆయనను సేవించడం జీవితంలో ప్రధమ కర్తవ్యమని వివరించేదే ఈ గ్రంథ సందేశం.

**సమీక్ష:** హగ్గయి ఇశ్రాయేలు ప్రజలను ఉద్దేశించి నాలుగు ప్రసంగాలు చేశాడు. ఈ ప్రసంగాల ద్వారా ఆనాటి ఇశ్రాయేలు ప్రజల్లోని 4 పాపాలను బయటపెడుతున్నాడు. ఈ నాలుగు పాపాలను బట్టి దేవుని పని ఆగిపోయినది. మొదటిది వారి గురి నుండి వారు తొలగిపోయారు(1:1-11). దేవుని ఆలయం కట్టుకోవాలనే ఉద్దేశంతోనే వారు త్వరగా బబులోను నుండి యెరూషలేముకు తిరిగి వచ్చి, యిప్పుడు మాత్రం దేవాలయం కట్టడానికి సమయం రాలేదని సాకులు చెప్పుతున్నారు. దానికి జవాబు దేవుడు చెపుతున్నాడు(1:4). వారు ఆశించిన అభివృద్ధిని వారు కన్నులారా చూడలేకపోవుచున్నారు(1:9). దేవుడు తన ప్రజలను వారి మార్గాలను పరిశీలించుకోవాలని హెచ్చరిస్తున్నాడు. జీవితంలో దేవునికి ప్రధమ స్థానం, ఆ తరువాత ఇతరులకు. మానవ జీవితంలో ఆత్మ ప్రాముఖ్యమైనది.

హగ్గయి చేసిన ఈ హెచ్చరికను దేవుని ప్రజలు లక్ష్యపెట్టారు, వారి విలువలు సరిచేసుకొన్నారు. హగ్గయి తన 2వ ప్రసంగాన్ని నిరాశ చెంది, నీరసించిన ఇశ్రాయేలీయులకు అందిస్తూ ఉన్నాడు. 3వ ప్రసంగంలో ప్రతిష్ఠితమైన మాంసము, యితర మాంసము గాని ముట్టితే అది అప్రతిష్ఠితము అని చెప్పబడింది. అపవిత్రమైన ప్రజలు విలువలు తారుమారైన ప్రజలు అర్పించే అర్పణలు ప్రభువు అపవిత్రంగా ఎంచుచున్నాడు. కాని విలువలు సరిచేసుకొని, హృదయాలు మారి దేవునికి ప్రతిష్ఠించబడిన తరువాత వారు దేవాలయ నిర్మాణం ప్రారంభించారు.

మారిన హృదయాలు, సరిచేయబడిన విలువలు, దేవుని మాటకు విధేయత చూపిన మనస్సులు దేవునికి సంతోషము. హగ్గయి నాటి ఇశ్రాయేలు ప్రజల అనుభవము ఈనాటి ప్రజలమైన మన మేలు కోసమే వ్రాయబడినది. భౌతికమైన నిర్మాణాల ఆలయాల కన్నా ఆధ్యాత్మిక ఆలయాలు

# పరిశుద్ధాత్ముడు

**అకా॥ 1:8** “అయినను పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను.”

మేరి ‘పదవీవిరమణ’అయినప్పుడు వచ్చిన పైకం ఆమె అవసరాలు గడచుటకు అంతంత మాత్రముగానే సరిపోయినవి. ఆమె భర్త కొన్ని సంవత్సరముల క్రిందటే చనిపోవుటతో ఆమె ఒంటరిగా, పేదరికంలో జీవించింది. మేరీ తాను ఓడిపోయినట్లు అభాగ్యురాలుగా భావించింది. ఒకరోజు మేరీ బాల్య స్నేహితురాలు గ్లోరియా, మేరి ఇంటిని దర్శించింది, వారు ఇద్దరు చాలా కాలం తరువాత కలుసుకొన్నారు. గ్లోరియా, మేరికి సహాయపడు నిమిత్తము కొన్ని రోజులు ఆమెతో గడుపుటకు నిర్ణయించుకొన్నది. ఒక రోజు గ్లోరియా ఇంటిని శుభ్రపరుస్తుండగా ‘మేరి నిమిత్తం’ అని వ్రాసియున్న ఒక బూట్ల పెట్టెను సామాన్లు చిందరవందరగా పడియున్న ఒక గదిలో కనుగొన్నది. ఆ పెట్టెలో బ్యాంకు పాత ఖాతా పుస్తకాలు, స్టాకు, బాండ్ పత్రాలు మరియు డబ్బు సేఫ్టీ ఖాతా తాళం కనుగొన్నది. అంతేకాకుండా తన భర్త తాను ఏవిదంగా ఆమె నిమిత్తమై ధనం భద్రపరచెనో తెలియజేస్తూ ప్రేమతో వ్రాసిన కాగితం, వీలునామా పత్రాలు కూడా ఉన్నాయి.

ఖాతాలలో, వీలు నామాలో ఉన్న ధనమును లెక్కించగా మేరీకి 697,840.00 డాలర్లు అని చెప్పారు. ఆమె గత 12 సం॥లుగా తన భర్త తన అవసరాల నిమిత్తమై ధనమును సమకూర్చినప్పటికీ ఎంతగానో కడు బీదరికంలో, దయనీయంగా జీవించింది.

ఈ కథ చాలా మంది క్రైస్తవులు జీవించుచున్న జీవితమునకు చాలా దగ్గర సంబంధమును కలిగియున్నది. దేవుడు పరిశుద్ధాత్మ ద్వారా తరగని వనరులు, మనకు సమకూర్చాడు. కాని ఇంకా చాలామంది క్రైస్తవులు ఫలములులేని, నెరవేర్పులేని ఆత్మీయతలేని క్రైస్తవులుగానే జీవిస్తున్నారు. వారు మానవుల శక్తి సామర్థ్యాలుగల సొంత హద్దుల్లోనే జీవిస్తున్నారు కానీ పరిశుద్ధాత్మ అనుగ్రహించే వనరులపై ఆధారపడుట లేదు.

### పరిశుద్ధాత్ముడు అంటే ఎవరు?

1. **పరిశుద్ధాత్ముడు ఒక వ్యక్తి.** పరిశుద్ధాత్ముడు అన్ని విధములైన గుణగుణాలు కలిగియున్నాడని బైబిలు చెప్పుచున్నది. బుద్ధి (1 కొరింథీ 2:11), చిత్తము (కొరింథీ 12:11), భావోద్రేకాలు (ఎఫెసీ 4:30). ఆయన అవ్యక్తి అయిన బలము గాని శక్తి గాని కాదు అని సూచించే కార్యములను కూడా ఆయన చేశాడు:

ఎ. ఆయన మాట్లాడును (అ.కా॥ 13:2)
బి. ఆయన బోధించును (యోహాను 14:26)
సి. ఆయన నడిపించును(యోహాను 16:13)
డి. ఆయన ప్రేరేపించును/ ఒప్పించును (యోహాను 16:7,8)
ఇ. ఆయన ఆజ్ఞాపించును (అపో.కా॥ 8:29)
ఎఫ్. ఆయన సహాయపడును (రోమా 8:26)
జి. ఆయన ఆదరించును (యోహాను 14:16)

2. **పరిశుద్ధాత్ముడు దేవుడు.** పరిశుద్ధాత్మ క్రియలు, ఆయన గుణలక్షణాలు ఆయనను దేవునిగాను, త్రిత్వములోని తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలలో మూడవ వ్యక్తిగా సూచిస్తున్నవి.

ఎ. ఆయన శాశ్వతుడు (హెబ్రీ 9:14)
బి. ఆయన సర్వాంతర్యామి (అన్నిచోట్ల ఉండును) (కీర్తన 139:7).
సి. ఆయన సర్వజ్ఞాని (అన్ని తెలుసును) (1 కొరింథీ 2:10,11)
డి. ఆయన సర్వశక్తిమంతుడు (సంపూర్ణ శక్తిమంతుడు)(యోబు 33:4)
ఇ. ఆయన లేఖనాలను బయలుపరచెను (లూకా 1:35)
ఎఫ్. ఆయన క్రీస్తు జన్మకు(క్రీస్తు యొక్క అద్భుతమైన గర్భదారణకు) కారకుడాయెను ( లూకా 1:35)
జి. ఆయన మనుష్యులకు రక్షణ బాగ్యమును తీసుకొనివచ్చును (2 థెస్స 2:13).





### పరిశుద్ధాత్ముని పని ఏమిటి?

1. **ఒప్పింపజేయుట:** ఆయన మన ఆలోచనల, పనుల, ప్రవర్తనలలో మార్చుకోవలసిన కొన్నిటిని తెలియపరచును. మనుష్యుల పాపముల నిమిత్తం ఒప్పింపజేయును(యోహాను 16:8).

2. **పునర్జన్మ/ నూతన జీవితం:** ఒక వ్యక్తి క్రైస్తవుడైన తరువాత పరిశుద్ధాత్మ అతనికి నూతన స్వభావము కలుగజేయును. అతడు పునర్జీవింపబడును లేక ‘తిరిగి జన్మించును’ (తీతుకు 3:5).

3. **నివసించుట**: ఒకడు క్రైస్తవుడైన తరువాత అతని యందు పరిశుద్ధాత్మ నివాసస్థానమును ఏర్పరచుకొనును(రోమా 8:9).

4. **బాప్తీస్మము**: పరిశుద్ధాత్మ, విశ్వాసిని బాప్తీస్మముతో క్రీస్తు శరీరమైన సంఘమందు ఐక్యపరచును (1 కొరింథీ 12:13)

5. **ముద్రించుట/అభయం:** ఆయన మరణము వరకు పూర్తిగా బయలుపరచబడని విశ్వాసుల ఆత్మీయ స్వాస్థ్యమునకు పరిశుద్ధాత్మ విమోచన క్రయధనముగాను, అభయముగాను మరియు సంచకరువుగా ఆయెను. ( ఎఫెసీ 1:13-14, 2 కొరింథీ 5:5).

6. **కృపావరములు:** ఇతరులకు సేవ అందించుటకు వీలుగా పరిశుద్ధాత్మ విశ్వాసులకు నానావిధ కృపావరములనుగ్రహించును (1కొరింథీ 12:4,11)

7. **నింపుదల:** పరిశుద్ధాత్మ నింపుదల అనగా ఆయనచేత నియంత్రించబడి, ఆయన చేత నడపబడుతూ, స్థిరపరచబడుచూ ఆయన కోసం జీవించుట (ఎఫెసీ 5:18).

## క్రైస్తవులు ఆత్మలో జీవించవలసిన అవసరతయున్నది.

1. **పాపముతో బాధింపబడుట.** ఆధ్యాత్మికంగా జన్మించిన దగ్గరనుండి విశ్వాసులలో పరిశుద్ధాత్మ నివాసస్థలమేర్పరచుకొనును(రోమా 8:16). అదేవిధంగా క్రొత్త విశ్వాసులు దేవుని సంతోషపరచుటకు ఆశపడతారు, కానీ వారు పాపము వైపుకు లాగబడుచున్నట్లు గుర్తిస్తారు. రోమీయులకు వ్రాసిన పత్రికలో పౌలుగారు ఈ విధమైన పాపమును గురించి చక్కగా నాటక రూపంలో వ్రాసెను. (రోమా 7:14-25)?

2. **ద్విమనస్కుడు**:1 కొరింథీ 2:14-3:3 నందు అపోస్తలుడైన పౌలు 3 రకాలైన ఆత్మీయస్థితులలో గల మనుష్యులను గూర్చి వ్రాసియున్నాడు: ఆత్మలో జీవించుచున్నవారు, క్రైస్తవుడు కాని వాడు, క్రీస్తును వెంబడించుటకు కోరుచూ కూడా పాపస్వబావపు ఆశలను నెరవేర్చుచూ తృప్తిపడే ద్విమనస్కుడు. క్రింది వాటిలో మీ జీవితమును ఏది మంచిగా వివరించును?

ఎ. **ఆధ్యాత్మిక పురుషుడు:** క్రీస్తును తన జీవితంలోనికి రమ్మని ఆహ్వానించి, పరిశుద్ధాత్మతో పూర్తి సహకారం కలిగి జీవించేవాడు.

బి. **పకృతి సంబంధమైన మనుష్యులు**: క్రీస్తును అంగీకరించని వాడు. అతని యందు దేవుని ఆత్మలేదు కనుక దేవుని సంగతులు అంగీకరించడు లేక అర్థంకావు

సి. **శరీర సంబంద మనుష్యలు:** శారీరక వాంచల చేత జీవించుచున్న క్రైస్తవుడు. ఇతని యందు ఆత్మ నివాసము లేదు కాని పాపస్వబావముతో నిండుకొనియున్నాడు. ఈ వ్యక్తి జీవితమందు ఫలాలు ఉండవు కారణం ఇతడు ద్విమనస్కుడు. ఇతడు క్రీస్తును సేవించాలనుకుంటాడు కానీ పాపజీవితం విడువలేడు.

3. **ఆత్మయందు జీవించుట**: “ క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని ఇచ్ఛలతోనూ, దురాశలతోను సిలువవేసియున్నాడు. మనము ఆత్మననుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా